08ATP30_08ATP30.qxd 01-10-2023 AM 12:03 Page 1



# జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయం





రోగికి రషీదు ఇస్తున్న బిసి సెల్ అధ్యక్షులు ఈరన్న

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోప్రజా ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని వైఎస్ఆర్‌సిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు టి.ఈరన్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సర్పంచు సాలీభాయ్, ఎంపిపి పెద్దన్న, మండల అధ్యక్షులు నక్కన్న, జిల్లా అదనపు వైద్యాధికారి డా.ఓలాజీ, స్త్రీ వ్యాధి నిపుణులు కుముందా తదితరులు కలిసి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు ఈరన్న మాట్లాడుతూ.. ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మంచి వైద్యాన్ని అందించే ఆలోచనతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 5 నుంచి సెప్టెంబర్ 30 వరకు నిరంతరాయంగా జరుగుతోందని తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక క్యాంపుల ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించడంతోపాటు ఉచిత మందులు అందించడం జరిగింది. వైద్య శిభిరానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ఆరోగ్య వివరాలను తెలుపుతూ నమోదు చేసుకున్న రషీదులను అందజేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడు, ఎప్పుడూ లేని విధంగా వైద్య బృందాన్ని ప్రజల వద్దకే పంపించి ఆరోగ్య సంరక్షణను ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందని తెలిపారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామస్థాయి నుంచి స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి నేతలు, న్రపజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆరోగ్య వివరాలతోపాటు నమోదు చేసిన బుక్‌లెట్‌లు కూడా వచ్చిన పేషంట్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కార్తిక్‌రెడ్డి, రుషికేశ, ప్రియాంక, విజయ్‌కుమార్, జాఫర్, వెంకటరమణ, సరోజమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సురేఖ, మండల వైకాపా నాయకులు శివలింగప్ప, శ్రీనివాసులు, రామాంజినేయులు కరుణాకర్, వైస్ ఎంపిపి వెంకటరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమానాదాస్పద స్థితిలో వివాహిత మృతి



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు, మృతిచెందిన మంజుళ

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చెన్నేకొత్తపల్లి మండలంలోని హంద్రీనీవా కాలవ పక్కన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు, చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల గ్రామానికి చెందిన పూజారి నరసింహమూర్తి ఎన్/ఆఫ్ నల్లప్ప అను అతను తన భార్య మంజుల చర్మ వ్యాధితో బాధపడుతూ ఉండడం వల్ల అది తనకు అవమానంగా బావించి తన భార్యను చంపివేసి రెండవ పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశ్యంతో వారి ఇంటి దగ్గర నుంచి 28వ తేది ఉదయం 9 గటలకు బయల్దేరి తన భార్యను పిలుచుకుని మోటారు సైకిల్‌పై వెళ్లి గొందిపల్లి నుంచి కోన గుడి ఏరియాలోని హంద్రీనీవా కాలువ వద్దకు తీసుకొని పోయి ఇరువురికి మాటమాట పెరిగి ఇద్దరు వాదులాడుకొని మంజుళ గొంతు నులిపి కొంద పడవేయగా కాలువ పక్కన కింద పడి చపోయింది. మంజుల తల్లి అంజినమ్మ ఫిర్యాదు మేరకు చెన్నేకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ముద్దిరెడ్డిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న దీపికా, వైసిపి నాయకులు

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపాలిటీ ముద్దిరెడ్డిపల్లిలో అర్బన్ క్లీనిక్ సెంటర్ వద్ద పలు వార్డులకు సంబంధించి శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికావేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు, ఆశావర్కర్లు, హెల్త్ కార్యదర్శులు ఆయా సచివాలయాల పరిధిలో ఇంటింటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సేవలు అందించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కుటుంబంలో ఎవరైనా అనారోగ్యంతో వున్నట్లు అయితే వారికి కావాల్సిన వైద్య పరీక్షలు చికిత్సలు క్యాంపు ప్రదేశంలో అందచేయాలని గర్భవతులు, బాధితులకు అనారోగ్య సమస్యలు ఇతర వ్యాధులు వున్నట్లు అయితే వారికి చికిత్స అందచేసి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందచేస్తూ ప్రజల ఆరోగ్యంపై మరింత శ్రద్ధ తీసుకుని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. క్షేత్రస్థాయిలో సేవలు అందించే విధంగా అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం హెల్త్ సెంటర్ వద్ద దీపికావేణుకు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు జయప్ప, రామచంద్ర, మల్లికార్జునగౌడ్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హిందూపురం రూరల్ కొటిపి గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో దీపికావేణు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సహాయక కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన సిమెంట్ స్థంబాల ఏర్పాటు

**బుక్కపట్నం రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బుక్కపట్నంలో గడపగడపకు కార్యక్రమం నందు పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి దృష్టికి గత 25 సంవత్సరాల క్రింద వేసిన ఐరన్ స్థంభాలు తుప్పు పట్టిన వైనం తీసుకెళ్ళడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వాటి స్థానంలో నూతన సిమెంట్ ఫోల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు శనివారం జి.నాగలక్ష్మి, కత్తె నాగరాజుల ఆధ్వర్యంలో ఉడుముకోట, శివాలయం, పోలీస్ స్టేషన్ ప్రాంతం, బ్రాహ్మణ వీధి, గోరంట్ల పల్లి రోడ్, మైనారిటీ కాలనీ, సుందరయ్యకాలనీ, సీతారామప్ప సందు, కొత్తకోట్టాల తదితర వీధులలో అవసరమైనచోట ఐరన్‌స్థంభాల స్థానంలో నూతన సిమెంట్ స్థంభాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు.



నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ స్థంభాలను పరిశీలిస్తున్న దృశ్యం

# జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరం

-హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**లేపాక్షి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అన్ని వర్గాల ప్రజలకు ఒక వరంలాంటిదని హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక పేర్కొన్నారు. శనివారం మండలంలోని చోళసముద్రం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు సచివాలయం పరిధిలో ఇంటింటా సందర్శించి జగనన్న సురక్ష కార్యక్రమం నర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించాలన్నారు. ఆయా ఇంటిలో దీర్ఘకాలిక రోగాలు, అంటువ్యాధులు, ఆరోగ్యశ్రీ కంటి వెలుగు పథకం, మాతా శిశు సంరక్షణ, పోషకాహార విలువులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంత వరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలతో పాటు ఆరోగ్య పథకాన్ని కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్యశ్రీ హెల్త్ క్లినిక్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆమె వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచు నాగేంద్ర, మండల కన్వీనర్ నారాయణ స్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, వైస్‌ఎంపిపిలు అంజనరెడ్డి, లీలావతి, సర్పంచులు అశ్వత్థనారాయణ, ఆదినారాయణ, మంజునాథ్, వసు ంధర, ప్రభాకర్, ఎంపిటిసిలు జెకె ప్రభాకర్, భాగ్యమ్మ, ఆదినారయణ, ఉప సర్పంచు చంద్ర, అగ్రికల్చర్ బోర్డు చైర్మన్ ప్రభాకర్‌గౌడ్, ఎంపిడిఓ నరసింహ నాయుడు, తహశీల్దార్ బాబు, స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, తదితర మండల అధికారులు, డాక్టర్లు, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది, వాలం టీర్లు, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా విన్నూత నిరసన

**లేపాక్షి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



మోత మోగిస్తున్న టిడిపి నాయకులు

మండల కేంద్రమైన లేపాక్షిలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నిరసన కార్యక్రమాన్ని బ్రాహ్మి ణి పిలుపు మేరకు శనివారం రాత్రి తాడేపల్లి ప్యాలెస్‌లో వున్న సైకో జగన్‌కు వినిపిం చేలా మోత మోగిద్దాం కార్యక్రమానికి పిలువు నిచ్చారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు లేపాక్షి ఆర్చ్ గేట్ సమీపంలో అధిక సంఖ్యలో పాల్గొని ఈలలు, కేకలు చేశారు. పేట్లను గరిటెలను మోత మ్రోగించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే అక్రమ అరెస్ట్



విజిల్ వేస్తూ డప్పులు కొడుతున్న టిడిపి నాయకులు

**చిలమత్తూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

అధికార పార్టీ వైసిపికి రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే తేదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్ చేశారని పార్టీ పిలుపు మేరకు టిడిపి నాయకులు డప్పులు కొడుతూ విజిల్ వేస్తూ నిరసన తెలిపారు. శనివారం చిలమత్తూరులోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద వారు నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ బాబుపై అన్యాయంగా దురుద్దేశ్యంతో పెట్టిన కేసులు ఎన్నడూ నిలవవని, త్వరలోనే జగన్ సర్కార్‌కు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చి ఎన్నికల్లో ప్రజలు మరో మారు పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నందీశ్, రామాంజి, మూర్తి, ఆటో కలిం, రామాంజి, పాపన్న, మోహన్, గంగప్ప, ఆంజినేయులు, గంగాధర్, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న వెంకటేష్‌రెడ్డి, తదితరులు

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

సౌత్‌జోన్ పెంకాక్ సీలాట్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు శనివారం రెడ్డి జెఎసి జిల్లా అధ్యక్షులు వెంకటేష్‌రెడ్డి క్రీడా దుస్తులను అందచేశారు. పరిగి మండలానికి చెందిన క్రీడాకారులు గత నెలలో చిత్తూరు జిల్లా పుత్తూరులో జరిగిన సిలాట్ పోటీల్లో ప్రతిభ కనబరిచి కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో జరుగుతున్న సౌత్‌జోన్ పెంకాల్ సీలాట్ పోటీల్లో పాల్గొంటున్న నేపథ్యంలో వెంకటేష్‌రెడ్డి క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకు అతీతంగా క్రీడాకారులకు రెడ్డి జెఎసి సంఘం సహకారం ఎల్లప్పుడూ వుంటుందని తెలిపారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంఓ రెడ్డి జెఎసి నియోజకవర్గం అధ్యక్షులు పరమేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గం కార్యనిర్వాహక అధ్యక్షులు నరసింహారెడ్డి, స్పోర్ట్స్ ట్రైనర్ జనార్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెంచండి

-ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి



ఎస్‌పిని కలసిన కదిరి పట్టణ సిఐ డి.వి.నారాయణ రెడ్డి

**పుట్టపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా విధులు నిర్వహించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి కదిరి పట్టణ నూతన సిఐగా బదిలీపై వచ్చి డి.వి.నారాయణ రెడ్డికి సూచించారు. ఇటీవల జరిగిన సిఐల బదిలీలో భాగంగా కోవెలకుంట్ల సిఐగా పని చేస్తున్న డి.వి.నారాయణ రెడ్డి కదిరి సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిని ఆయనమర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి ఆయనకు పలు, సూచనలు, సలహాలు అందించారు.

# అంగరంగ వైభవంగా వినాయక శోభాయాత్ర



వినాయక విగ్రహాలు ఊరేగింపు దృశ్యం

**అమరాపురం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త**

మండల కేంద్రంలో శ్రీ వరసిద్ధి వినాయక మరియు శ్రీ హిందూ మహా గణపతి విగ్రహాలను ఆయా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శనివారం విశేష పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు, ముఖ్యంగా స్వామి వారి విగ్రహాలను మండపాల నుండి ప్రత్యేక రథంలోకి అర్చకుల ద్వారా విశేష పూజలు నిర్వహించి భక్తిశ్రద్దలతో ప్రతిష్టాపన గావించారు. అనంతరం వివిధ రాష్ట్రల నుంచి విచ్చేసిన కళాకారుల ద్వారా వీరగసే గురవయ్యలతో పాటు దేవతా విగ్రహాల రూపంలో కళాకారులు నృత్య ప్రదర్శన చేయడం విశేషం భారీ స్థాయిలో కళాకారులను రప్పించి భక్తులకు కనుల పండుగగా గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మేళ,తాళాలు డప్పులతో భారి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వినాయకుల నిమర్జన కార్యక్రమాన్ని ఆయా కమిటీల సభ్యులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్దలతో నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పేద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. స్థానిక ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, ఎఎస్‌ఐ రామాంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# అట్టహాసంగా రాధాకృష్ణ జన్మదిన వేడుకలు



న్యాయవాది రాధాకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తేదేపా నాయకులు

**మడకశిర టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

పట్టణంలోని సాయినగర్‌లో నివాసముంటున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోదరుడు టిడిపి జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్ న్యాయవాది రాధాకృష్ణ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు అట్టహాసంగా శనివారం జరుపుకున్నారు. జన్మదిన వేడుకల్లో పురస్కరించుకుని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో న్యాయవాది రాధాకృష్ణ, పూలమాలను వేసి శాలువాతో సత్కరించి జన్మదినవేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాది రాధాకృష్ణ న్యాయవాద వృత్తికి వన్నె తెస్తూనే ఆట పార్టీ అభివృద్దికి అనునిత్యం క్షేత్రస్థాయిని సందర్శిస్తూ ప్రజల్లో మమేకమవుతూ కలగలుపుకుపోయే మనస్తత్వం ఉన్న వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ తన జన్మదిన వేడుకలను స్వహస్తాలతో కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించి సంబరాలు చేసుకున్నారు. సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, కౌన్సిలర్ నరసిహారాజు, మండల పట్టణ అధ్యక్షులు మనోహర్, లక్ష్మినారాయణ, తెలుగుదేశం పార్టీ ఆర్యవైద్య సంఘం నాయకులు కట్టా కిషోర్, గణేష్ హోటల్ నిర్వాహకుడు కోట్ల రంగేగౌడ్, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వడ్డే రఘురాం, నరేష్ కన్నారు. ఎస్సీ సెల్ నాయకుడు ఈశ్వర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును విడుదల చేయాలని మౌనదీక్ష



మౌన దీక్ష చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**అగళి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిన చంద్రబాబును వెంటనే విడుదలచేయాలన్న డిమాండ్‌తో కోడిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మౌన దీక్ష చేపట్టారు. రిలే నిరాహార దీక్ష అనంతరం మౌన దీక్షను చేపట్టారు. ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబునాయుడు విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఎలా అభివృద్ధి చేశారో వివరించడంతోపాటు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏటా కోట్లాది రూపాయలు బడ్జెట్ పెట్టే చంద్రబాబునాయుడు కేవలం 300 కోట్లకు కక్కుత్తి పడే నాయకుడు అని పారదర్శకతతో పరిపాలన అందించిన ఘనుడని, బిల్‌గేట్స్‌ను, బిల్‌క్లింటన్‌ను ఆంధ్రప్రదేశ్‌కు రప్పించిన ఘనతచంద్రబాబుదని, దేశ విదేశాల్లో ఆయన కోసం స్వచ్ఛందంగా ఐటి ఉద్యోగులు నిరసనలు చేస్తుంటే అలాంటిప్రణాళిక బద్ధమైన నాయకున్ని అరెస్టు చేసి జైల్లో పెట్టి వయస్సు పైబడిన అతన్ని హింసించడం భావ్యం కాదని భేషరతుగా కేసును కొట్టివేసి విడుదల చేయాలని, కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటికి వస్తారని గుండుమల తిప్పేస్వామి అన్నారు. ఈ కార్యక్రంలో అబ్జర్వర్ పార్థసారధిరెడ్డి, మడకశిర తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఆశావహులు మల్లికార్జున, డా.కృష్ణమూర్తి, హనుమంతరాయతోపాటు కన్వీనర్ కుమారస్వామి, నాయకులు మల్లిక, సునీల్ రంగారెడ్డి, సర్పంచు నరసింహమూర్తి, తిప్పేస్వామి, వెంకటేష్, బసవరాజు, రమేష్, భూతరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివన్న, జడ్పిటిసి ఉమేష్, నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

**పరిగి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. శనివారం పరిగి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా వుండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు జగనన్న ఆరోగ్య సురక్ష కార ్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి మంగమ్మ, స్టేట్ కో ఆర్డినేటర్ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి ప్యాలెస్‌ను ఖాళీ చేయిస్తాం



వైఎస్ఆర్ సర్కిల్‌లో విజిల్ వేసి మోత మోగించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెలుగు తమ్ముళ్లు

**మడకశిర టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు మడకశిర పట్టణంలో రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మడకశిర నియోజకవర్గం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు అనేక నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. బాబుతో నేను అంటూ ఐదు మండలాలలో టిడిపి శ్రేణులు నిరసనలు, దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు బనాయిస్తే వెనక్కి తగ్గమని నిరూపించాలనే మోత మోగింది అనే కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. నిలువెత్తు నిజాయితీ రూపం, తెలుగుతేజం అయినటువంటి చంద్రబాబుకు మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తోపాటు ఐదు మండలాలలోనినాలుగు కార్యకర్తలు నిలిచామన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్‌కు వినిపించేలా విజిల్ వేసి మోత మోగించి తాడేపల్లి ప్యాలెస్‌ను ఖాళీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, టిడిపి జిల్లా లీగల్ సెల్ న్యాయవాది రాధాకృష్ణ, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కౌన్సిలర్లు నరసింహారాజు, ఉమాశంకర్, శీనప్ప, పట్టణ మండల కన్వీనర్లు లక్ష్మినారాయణ, మనోహర్, కార్యదర్శి పుల్లయ్యాచౌదరి, తెలుగు యువత నాయకులు తిమ్మరాజు, బేగర్లపల్లి రవి, సోము, చంద్ర, డాక్టర్ కృష్ణమూర్తి, నరేష్ కన్నా, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల ఆరోగ్య రక్షనే తమ బాధ్యత

**అనంతపురం రూరల్, సెప్టెంబర్30, ప్రభాతవార్త:**



కందుకూరు గ్రామంలో పాగింగ్ చేస్తున్న దృశ్యం

గ్రామ ప్రజల ఆరోగ్య రక్షనే తమ ముఖ్య బాధ్యతాని కందుకూరు గ్రామ సర్పంచ్ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. అనంత రూరల్ మండలంలోని కందుకూరు పంచాయితీలో దోమల నివారణ కోసం పాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ కందుకూరు పంచాయితీలో నివాసించే ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్య రక్షనే తమ బాధ్యత అనే సంకల్పంతో గ్రామ ప్రజలకు దోమలు కుట్టకుండా దోమల నివారణ కోసం గ్రామ మొత్తం పాగింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామ ప్రజలు ఆరోగ్యశాఖ అధికారుల సూచనలు,సలహాలను పాటించి ఆరోగ్యాలలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు లింగమయ్య,,పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, కుటుంబ సభ్యులు



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభాకర్‌చౌదరి కుటుంబ సభ్యులు

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సాయంత్రం నిరసన కార్యక్రమంలో అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో అనంతపురంనగరంలో నిరసన జరిగింది. ప్రభాకర్‌చౌదరి కుటుంబ సభ్యులందరూ పాల్గొని నిరసన ధ్వనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, అనంతపురంమాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ఆదినారాయణ, టిడిపి నాయకులు సరిపూటి రమణ పాల్గొన్నారు.

# ధ్వనుల నిరసనలో టిడిపి జిల్లా నేతలు





నిరసనలు తెలియజేస్తున్న టీడీపీ నేతలు

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తాడేపల్లి దద్దరిల్లే విధంగా చేయాలని టిడిపి రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సాయంత్రం ఏడు గంటలకు ధ్వనుల నిరసన కార్యక్రమంలో టిడిపి జిల్లా నేతలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత పల్లెరఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బికె.పార్థసారధి, వైకుంఠంప్రభాకర్‌చౌదరి, జితేంద్రగౌడ్, జెసి ప్రభాకర్‌రెడ్డి, కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి, టిడిపి నేతలు పెరుమాళ్ల జీవానందరెడ్డి, బండారు శ్రావణి, జెఎల్ మురళీధర్, బుగ్గయ్యచౌదరి, ఆదినారాయణ, సరిపూటి రమణ, తదతరనాయులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు పెద్ద ఎత్తున మహిళా లోకం నిరసనలు

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో**



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు మండలం మాజీ అధ్యక్షులు కొండూరు లీలావతి, టిడిపి కార్యకర్తలు కలిసి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం సాయంత్రం ధర్నాల నిరసనలో పాల్గొనింది. తాడేపల్లి దద్దరిల్లే విధంగా శబ్దాలు చేసి తమ నిరసన తెలియజేయాలని తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్లేట్లు, గరిటలతో శబ్దాలు చేసి తమ నిరసన తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని స్కిల్ డెవలప్‌మెంట్‌కేసులో ఆంధ్రప్రదేశ్ సిఐడి పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని, ఈ విషయం సామాన్యప్రజలకు కూడా తెలిసిపోతోందని, రాబోయే ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్తారని పెద్ద వడుగూరు మాజీ ఎంపిపి కొండూరు లీలావతి ఆక్రోశం వ్యక్తం చేశారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**శెట్టూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రఘురామారావు జడ్పిటిసి మంజునాథ్ పేర్కొన్నారు. సీఎం ఎంతో మహోన్నత ఆశయంతో ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నంపల్లి గ్రామంలో జగనన్న సురక్ష హెల్త్ క్యాంపును జడ్పిటిసి మంజునాథ్ గ్రామ సర్పంచు అనురాధతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్యవంతంగా ఉండాలన్న ధ్యేయంతో 45 రోజులపాటు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయితీల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణు, కార్తిక్, సాయితరుణ్, రూప, గురుప్రసాద్, సచివాలయ కన్వీనర్ తిమ్మరాజు, వైఎస్ఆర్‌సిపిమాజీ మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, మాజీ వైస్ సర్పంచు పోస్టు రామకృష్ణ, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధమ్మ, పంచాయితీ కార్యదర్శి మంజుల, నరేష్‌బాబు, ఎంఎల్‌హెచ్‌పి, శిరీష్, రాజేశ్వరి, జాన్సన్‌బాబు, వైద్య సిబ్బంది వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అరోగ్యంగా వుండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం



కంటి అద్దాలు అందిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త,**

ప్రజల అరోగ్యం వుండాలన్నదే ప్రభుత్వ ద్యేయం అని ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని భైరసముద్రం గ్రామంలో నిర్వహించిన జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం పేదప్రజల అరోగ్యంను ఇంటింటికి తిరిగి గుర్తించి వారికి అవసరమైన వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశంతో జగన్న అరోగ్య సురక్ష వైసీపి ప్రభుత్వం నిర్వహించిందని అన్నారు. అనంతరం ప్రజలకు అవసరమైన మందులు,కంటి అద్దాలు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్‌సిటీసి ప్రభావతి,కన్వినర్ బసవ రాజు, ఎంపిడీఓ దాసానాయక్,ద్వామా పీడి వేణుగోపాల్‌రెడ్డి,డాక్టర్‌లు రాజేష్ కుమార్, అల్తాఫ్, ఏపిఓ అవినాష్,పంచాయితీ కార్యదర్శి అనీల్, వైద్య సిబ్బంది పాల్గోన్నారు

## మోత మోగించిన టిడిపి నాయకులు



నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

**కంబదూరు,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త**

టిడిపి అధినేత చంద్రబాబుకు సంఘీభావంగా కంబదూరు మండల కేంద్రంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పార్టీ కార్యాలయం నుండి ప్రధాన రోడ్ల పైకి వచ్చి పళ్ళాలు,ఈలలు,దప్పులు,హారన్ల శబ్ధాలతో మోత మోగించారు. దప్పులు కొట్టి,విజిల్ ఊది మండలంలో పలు గ్రామాల్లో చంద్రబాబుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి,మాజి సర్పంచ్ శ్రీరాములు, సీనియర్ నాయకులు మల్లికార్జున, మహిళా కార్యకర్తలు తదితర స్థానిక నాయకులు పాల్గోన్నారు.

## రెండవసారి వైకాపా మండల కన్వీనర్‌గా బాలరాజు యాదవ్ నియామకం



బాలరాజు యాదవ్

**కంబదూరు,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త**

కంబదూరు మండల వైకాపా కన్వీనర్‌గా రెండవసారి జెక్కిరెడ్డిపల్లి బాలరాజు యాదవ్ రాష్ట్ర శిశు మహిళా,వికలాంగుల సంక్షేమ శాఖామాత్యులు ఉషాశ్రీ చరణ్ ఆశీస్సులతో నియమితులయ్యారు. ఈ సందర్బంగా మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు,సహకరించిన ప్రజా ప్రతినిధులకు,కార్యకర్తలకు పేరుపేరునా బాలరాజు యాదవ్ కృతజ్ఞతలు తెలుపు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024వ సంవత్సరంలో జరిగే కురుక్షేత్రపు ఎన్నికల్లో గులుపే లక్ష్యంగా,ఉషాశ్రీ చరణ్ ఎమ్మెల్యేగా,సిఎం జగనన్నను రెండోసారి ముఖ్య మంత్రిగా చూడాలన్న ఆకాంక్షతో తాను ఆహర్నిశలు శ్రమిస్తానని అన్నారు. జగనన్న వెంట పేదలు,నిరుపేదలు, సామాన్యులు ఉంటే ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి వెంట బ్లాక్ మనీ దొంగలు ఉన్నారని ఈయన చేప్పారు. నాపై నమ్మకం ఉంచి రెండో సారి కంబదూరు మండల వైకాపా కన్వీనర్‌గా బాధ్యతలను అప్పగించినందుకు,ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ నియమ నిబంధనలను ఆచరిస్తూ, క్రమశిక్షణతో మెలిగి అటు కార్యకర్తలకు,ఇటు పార్టీకి సంధాన కర్తగా వ్యవహరిస్తానని ఆయన అన్నారు.

## కార్యకర్త మృతికి నివాళులు అర్పించిన టిడిపి నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామ పంచాయితీల్లో టపాలు వెంకటరమణ అనే తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త స్వర్గస్తులైనారు, ఆయన మృతదేహానికి మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేషులు, సర్పంచు కవిత బొజ్జన్న మాజీ సర్పంచు దుర్గన్న మాజీ వైస్ ప్రెసిడెంట్ దబ్బన శివన్న, కన్నయ్య మీసాల ఓబులప్ప జయరాం ఎద్దుల నాగరాజు పాత చెరువు రాము, మాదిగ వెంకటేషులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## మంత్రికి ధన్యవాదాలు : కన్వినర్ బసవరాజు



బసవరాజు

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త,**

నాపైనమ్మకముంచి రెండవసారి మండల కన్వినర్ భాధ్యతలు అప్పగించిన స్త్రీశిశు సంక్షేమశాకమంత్రి ఉషాశ్రీచరణ్ ధన్యవాదాలు తెలిపారు కన్వినర్ బసవరాజు కన్విర్ పత్రికా ప్రకటనలో వైసీపి అధిష్టానం నుంచి కళ్యాణదుర్గం వాప్తంగా మండల కన్వినర్‌లను నియమించిన వైసీపి ప్రభుత్వం బ్రహ్మసముద్రం వైసీపి మండల కన్వినర్‌గా రెండవసారి బసవరాజును నియమించడం పట్ల పలువురు కార ్యకర్తలు, నాయకులు బసవరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. నాపై నమ్మకముంచి కన్వినర్‌గా రెండవసారి భాధ్యతలు అప్పగించిన అధిష్టానం,మంత్రికి వైసీపి పార్టీ అభివృద్ధి పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషిచేసి వైసీపి ప్రభుత్వం 2024 ఎన్నికల్లో అత్యదిక మెజారిటీ అందిచేలా కృషిచేస్తానని అన్నారు.

## అందరికి ఆరోగ్యం సిఎం లక్ష్యం...కాపు భారతి



ఆరోగ్య శిభిరంలో మాట్లాడుతున్న కాపు భారతి

**డి.హిరేహాళ్ సెప్టెంబరు 30 ప్రభాతవార్త**

అందరు ఆరోగ్యంగా జీవించాలన్న లక్ష్యంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బృహత్తర కార్యక్రమంకు శ్రీకారం చుట్టారని జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్‌పర్సన్ కాపు భారతి కొనియాడారు. శనివారం డి.హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతోందని ఇలాంటి కార్యక్రమం దేశంలోనే ఇప్పటి వరకు ఎవరూ చేపట్టలేదని జగనన్న మాత్రమే సాహసోపేతంగా, ధైర్యంగా చేపట్టారని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికున్న సిబ్బందిద్వారా గ్రామీణ స్థాయిలో ప్రజలకు విలేజ్ క్లినిక్‌లు అందుబాటులోకి తెచ్చామని అందుకు వైద్యులు, సిబ్బందిని కూడా నియమించడం జరిగిందని ఆమె చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలు వైద్యం కోసం ఖర్చుచేసి అప్పుల పాలు కారాదన్న సదుద్దేశంతోనే మన సిఎం ఈ కార్యక్రమాన్ని ప్రజల ముంగిటకు తెచ్చారని ఆయన ఆశయానికి మనమందరం సహకారం అందించి ఉచిత వైద్యం ప్రజల దరిచేర్చేందుకు కృషిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. జగనన్న సురక్ష ద్వారా గ్రామంలోని ఇంటింటికి తిరిగి రోగులను గుర్తించిన వైద్య సిబ్బంది తగిన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని అవసరమైతే ఆరోగ్యశ్రీ కింద మెరుగైన చికిత్సలకు కేటాయించిన ఆసుపత్రులకు రెఫర్‌చేసి ప్రత్యేక నిపుణులైన వైద్యుల ద్వారా వారికి చికిత్సలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ వైద్య శిబిరాల్లో వైద్యులు, సిబ్బంది బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ అవసరాన్నిబట్టి యూరిన్, మలేరియా, డెంగ్యూ, కఫం తదితర పరీక్షలు నిర్వహిండం జరుగుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు, వైద్యులు జశ్వంత్, ఈఓపీఆర్‌డీ బలరాంరావు, సర్పంచిలు శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, మండల వైకాప కన్వీనర్ వన్నూరుస్వామి, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, విద్యాకమిటీ ఛైర్మెన్ తొండ వెంకటేష్, యాదవసంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, వైకాపా నాయకులు మైనార్టీ నాయకులు రహంతుల్లా, హనుమంతరెడ్డి, బొమ్మన్న, ఎరిస్వామి, పుకుర్తి చంద్రశేఖర్, నల్లబండ్ల వన్నూరప్ప, నాగయ్య, సింగాడి మంజునాథ్, తిమ్మారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్‌రెడ్డి, రామకృష్ణ, శివారెడ్డి, వెంకటరెడ్డి, సోమన్న, ఆంజనేయులు, నారాయణ, వన్నూరుస్వామి, ఆరోగ్య, ఆశ వర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

## గురుకులంలో మేరిమట్టి మేరిదేశ్ కార్యక్రమం



మేరి మట్టి మేరిదేశ్ కార్యక్రమ దృశ్యం

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 30 ప్రబాతవార్త,**

మండలంలోని బాలయోగి గురకుల పాఠశాలలో ప్రిన్షిపాల్ సత్యావతి అధ్యక్షతన మేరిమట్టి మేరిదేశ్ కార్యక్రమంలో భాగంగా విధ్యార్థులతో పూర్ణకుంభంతో స్వాతంత్ర సమరయోధుల చిత్రఫటాలతో ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్బంగా ప్రదానమంత్రి పిలుపుమేరకు మేరిపట్టి మేరిదేశ్ కార్యక్రమం నిర్వహించాలన్న పిలుపుమేరకు కార్యక్రమం నిర్వహించినట్టు తెలపారు ప్రిన్సిఫాల్ విధ్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను విధ్యార్థినులకు వివరించారు సమరాయోధుల త్యాగాలను మరవకుండా వారి అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని తెలిపారు.

## మండల వ్యాప్తంగా మోతమోగిద్దాం కార్యక్రమం



మోతమోగిద్దాం కార్యక్రమంలో కన్వినర్ శ్రీరాములు

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 30 ప్రబాతవార్త,**

మండలవ్యాప్తంగా మోతమోగిద్దాం కార్యక్రమాన్ని కార్యకర్తలు పెద్దఎత్తున నిర్వహించారు. తెదేపా అధ్యక్షుడు మాజి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్ట్ చేసిన వైసీపి ప్రభుత్వంకు వ్యతిరేకంగా తెదేపా పార్టీ అదేశాలమేరకు ప్రతి గ్రామంలో మోతమోటిద్దాం కార్యక్రమం సాయంత్రం 7గంటలనుండి 5 నిమిశాల వరకు ప్లేట్లు,విజిల్‌లో మోతమోగించాలన్న పార్టీ అదేశాలకు అదేశాలలో భాగంగా పాలవెంకటాపురం గ్రామంలో కన్వినర్ శ్రీరాములు అధ్యక్షతన పెద్దఎత్తున కార్యకర్తలు మోతమోగించారు. మండలంలో అన్ని గ్రామాలలో తెదేపా నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోని మోతమోగించారు

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు

**అమరాపురం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త**



స్టాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు,ప్రజాప్రతినిధులు

మండల పరిధిలోని తమ్మడేపల్లి సచివాలయం-1 పరిధిలో ప్రజలకు ప్రభుత్వం ప్రత్యేకంగా వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు ఎంపిపి ఈరన్న,జడ్పిటిసి స్వారక్క నరసింహ మూర్తి తెలిపారు. ఎంపిడిఓ మునిస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తహశీల్దార్ రమేష్ బాబు,ఈఓఆర్‌డి నాగ ముని,స్థానిక సర్పంచ్ సదానందగౌడ్, ఎంపి టిసి నారాయణప్ప, కుంచిటిగా కార్పోరేషన్ డైరెక్టర్ వీరకేతరాయప్ప, జేసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, గ్రామ కార్యదర్శి శశిధర్ శర్మ,ఆర్ఐ గిరియప్పలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి,జడ్పిటిసిలు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఆరోగ్య సేవలను అందించాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా స్థానిక అంగన్వాడి కార్యకర్తలు ఈ శిభిరం వద్ద ప్రత్యేకంగా పౌష్టిక ఆహారం స్టాల్‌ను ఏర్పాటు చేసి దీనిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు విచ్చేసిన ప్రజలకు డాక్టర్లు అంబరీష్,డాక్టర్ జయకుమార్, డాక్టర్ ప్రవీణ్,డాక్టర్ మనోజ్ నాయక్‌లతో పాటు వైద్య సిబ్బంది,104 సిబ్బంది విచ్చేసిన ప్రజలకు ఆయా రోగులకు సంబంధించిన శిభారాలకు వారిని తరలించడంతో పాటు ఉచిత వైద్యాన్ని, మందులను పంపిణి చేశారు. వందలాది మంది ప్రజలు ఈ వైద్య శిభిరంలో పాల్గొని ఉచిత వైద్య సేవలను పోందారు.



వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సాయినాథ్‌గౌడ్ వర్ధంతి



మాజీ ఎమ్మెల్యే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

పట్టణంలో శనివారం టిడిపి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సాయినాథ్‌గౌడ్ 10వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లాలో బలహీనవర్గాల ప్రతినిధిగా, నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. పార్టీకి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండు , బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో పార్టీ కన్వీనర్లు రవిగౌడ్, బద్రివలి, రాష్ట్ర కార్యదర్శులు అబ్దుల్‌జిలాన్, కోనేటి గోవిందు, దిల్కా శీనా, నాయకులు ఎస్ఎం బాష, హెచ్ఎం రసూల్, కృష్ణ, జక్కా వీరన్న, కొత్తపేట సూరి, సుంకన్న, మాజీ ఎంపిపిలు వెంకటరాముడు, వీరేష్, శ్రీనివాసులు, రామచంద్ర, మహమ్మద్‌అలి, టైలర్ బాష, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ప్రజారోగ్యానికి జగన్ నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం వేల కోట్లు వ్యయం చేస్తోందని ఛైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌ఛైర్మన్ వరలక్ష్మి, కమీషనర్ శ్రీనివాసులు స్పష్టం చేశారు. జగనన ్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం పాత మున్సిపల్ కార్యాలయం 8వ సచివాలయంలో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లు, వార్డు హెల్త్ కార్యదర్శులు సమన్వయంతో ఇంటింటా సర్వే చేపట్టి ప్రజల ఆరోగ్య పరిస్థితుల గురించి నివేదిక సమర్పించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ మొబైల్‌లో ఆరోగ్య సురక్ష యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఐదు దశల్లో ఈ పథకాన్ని చేపట్టనున్నట్లు వారు తెలిపారు. అనంతరం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించి నిపుణులచే ఆరోగ్య పరీక్షలు గావించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజల, వరదరాజులు, రమణ, నరేష్, ఐసిడిఎస్ సిబ్బంది, వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే కార్మికుని కుటుంబానికి రూ.2లక్షల సాయం

**గుత్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



మృతుని కుటుంబానికి చెక్కు అందచేస్తున్న దృశ్యం

గుత్తి డీజిల్‌షెడ్‌లో టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన కార్మికుడు లోకేష్ కుటుంబానికి దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుత్తి బ్రాంచ్ 2 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఈ మేరకు శనివారం మృతుని భార్య లతకు 2 లక్షల రూపాయల చెక్కు అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత నెలలో గుంతకల్లు షెడ్డులో మృతి చెందిన శాంతారాం కుటుంబానికి యూనియన్ తరుపున 2 లక్షల ఆర్థిక సాయం అందచేశామన్నారు. యూనియన్‌కు చెందిన కార్మికులు మృతి చెందిన పక్షంలో వారికుటుంబాలకు మజ్దూర్ యూనియన్ అండగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజల్‌షెడ్ కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి శర్మ, ఎడిఎస్ నారాయణ, రామాంజినేయులురెడ్డి, రంగనాయకులు, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పట్టణ కన్వీనర్‌గా హుసేన్‌పీరా



హుసేన్‌పీరా

**గుత్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీ పట్టణ కన్వీనర్‌గా చైర్‌పర్సన్ వన్నూర్‌బీ భర్త హుసేన్‌పీరాను ఎంపిక చేస్తూ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మూడవ సారి కొనసాగడంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు పలువురు ఆయనను అభినందించారు. రాబోవు ఎన్నికల్లో వైకాపా గెలుపుకు శక్తివంచనలేకుండా కష్టపడతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామీణ కన్వీనర్‌గా ఎంపిపి విశాలాక్షి భర్త గోవర్ధన్‌రెడ్డిని మరో దఫా కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వారి ఎంపిక పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

## ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిపి కరణం పుష్పవతి

**విడపనకల్లు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, ఆదర్శ పాఠశాలను మండల ఎంపిపి కరణం పుష్పవతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి వసతులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వంటకాలు పరిశీలించి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాలలో ఆటస్థలం, పాఠశాలకు ప్రహరీగోడ లేక ఇబ్బందులు పడుతున్నామని ఈ సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చేసేలా చూడాలని సిబ్బంది ఆమెను కోరారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో సమస్యల పరిష్కరానికి సాయశక్తులా కృషి చేస్తానన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాల్సి వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కరణం భీమ్‌రెడ్డి, మళాపురం వైసిపి నాయకులు రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

## 2న మేజర్ గ్రామ పంచాయతీ గ్రామసభ

**ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈనెల 2వ తేదీన జాతిపతి మహాత్మా గాంధీ జయంతిను పురస్కరించుకొని గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన జరిగే గ్రామసభకు ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ

## కదంతొక్కిన తెలుగు మహిళలు..!

**-కళ్లకు గంతలు కట్టుకొని దీక్షలు, పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన**




పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్న తెలుగు మహిళలు

**ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

జగన్ ప్రభుత్వం కక్షగట్టి 42 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో మచ్చలేని చంద్రుడిగా వెలుగొందుతున్న నారా చంద్రబాబునాయుడపై అక్రమ కేసు పెట్టించి జైలుకు పంపిందని టీడీపీ తెలుగు మహిళా నాయకులు మండిపడ్డారు. ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో "బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" అన్న నినాదంతో నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం 18వ రోజు తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగాయి. నియోజకవర్గం లోని ఐదు మండలాల నుండి భారీగా తరలివచ్చిన మహిళలు కళ్ళకు గంతలు కట్టుకొని దీక్షల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికు వ్యతిరేఖంగా, చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దీక్షా శిబిరం నుండి ప్రధాన రోడ్డు గుండా భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ నియంతృత్వ పాలన సాగిస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావడం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొర్ర వెంకటమ్మ, నాయకులు లక్ష్మి, రామాంజినమ్మ, రాములమ్మ, చంద్రకళ, రబియా, గంగమ్మ, రాజేశ్వరి, తులసి, గంగమ్మ, లక్ష్మి, దేవమ్మ, పుష్పావతి, శ్యామల, నాగేశ్వరిలతోపాటు టీడీపీ నాయకులు దేవినేని పురుషోత్తం, ఎన్.విజయభాస్కర్, నూతేటి వెంకటేష్, మోపిడి గోవిందు, మాదినేని రామాంజినేయులు, యర్రగుంట్ల వెంకటేష్, సీతారాములు, ప్యారం కేశవానంద, ముష్టూరు రాంబాబు, యేళ్ల తిమ్మప్ప, నర్రా కేశన్న, నాగభూషణ, ప్రభాకర్, ఖలంధర్, తాజుద్దీన్, ఈడిగ వేణు, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం



పెన్నహోబిళం లో శ్రీవారి పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం భాద్రపద శుద్ధ పాడ్యమి శనివారం సాయంత్రం శ్రీవారి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల ్లకీలో కొలువుదీరి ్చన ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పరిసరాల గుండా కాలువలో పారుతున్న నీటి జలపాతాలవద్ద ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది దీపక్, మారుతి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం ముందు విద్యార్థి, యువజన,ప్రజా సంఘాల ధర్నా



ఉరవకొండలో ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

సమయ పాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్న వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల ఎస్సీ బాలుర సంక్షేమ వసతిగృహం వార్డెన్ ఈశ్వరమ్మను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం ముందు శనివారం విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ వార్డెన్ ఈశ్వరమ్మపై అనేక ఆరోపణలు వస్తున్నా ఆమెపై చర్యలు తీసుకోవడంలేదన్నారు. వార్డెన్ హాస్టల్‌లో పిల్లలకు అందుబాటులో ఉండటంలేదని ఇష్టమొచ్చినపుడు రావడం, వెళ్లడం జరుగుతోందని దీంతో పిల్లలు క్రమశిక్షణ తప్పి బయటకు వెళ్లిపోతున్నారన్నారు. హాస్టల్‌లో ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ ప్రకారం భోజనం పెట్టడంలేదని, మరుగుదొడ్లు, స్నానపు గదులు సరిగ్గాలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారన్నారు. ఇదేమని వార్డెన్‌ను అడిగితే వార్డెన్ బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. ఆమె పనితీరుపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టరేట్‌వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి అరుణ్ రషీద్, ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు భీమేష్ తదితరులు ఉన్నారు.

## పర్వతేశ్వరస్వామి ఆలయంలో తాచుపాము కలకలం..!

**-పట్టుకొని అడవిలో విడిపించిన గ్రామస్థులు**

**ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



రాయంపల్లిలోని పర్వతేశ్వరస్వామి ఆలయంలో దూరిన తాచుపామును పట్టుకున్న దృశ్యం

మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలోగల ప్రసిద్ధ పర్వతేశ్వరస్వామి ఆలయంలో తాచుపాము దూరడం కలకలం రేపింది. గర్భగుడికి పక్కన ఊయలలోగల స్వామివారి చిత్రపటంవద్ద శనివారం ఉదయం ఆలయానికి వెళ్లిన భక్తులకు తాచుపాము కనబడటంతో భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. ఈక్రమంలో విషయాన్ని గ్రామపెద్దలకు తెలియజేయడంతో ఉరవకొండలో ఉండే పాములు పట్టే వారిని రప్పించగా సదరు పాములు పట్టే వ్యక్తి పామును పట్టుకొని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

